REGD. NO. A-18 విడిప్రతి 0-20 న. పై. 15-11-63 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 46

## ఆంధ్ర గవర్నరుగా శ్రీ చంద్రారెడ్డి



ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ శ్రీనగేష్ వైద్యసలహా నిమిత్తం సెలవు పెట్టి లండనుకు పోతున్నందువ, వారి స్థానంలో తాత్కాలిక గవర్నరుగా ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పలగాని చంద్రారెడ్డిగారు నియమింపబడినారు. వీరు ఈ పదవిలో నెలరోజులుండగలరు. వీరు గవర్నరుగా ఈనెల 20 తేదీ పదవి స్వీకారం చేస్తారు. ప్రధాన న్యాయమూర్తిగా వీరి స్థానంలో న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజు గారు నియమింపబడినారు.

శ్రీ చంద్రారెడ్డిగారు నెల్లూరు మండలీయులు. నెల్లూరువారు ఇదివరలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్రమంత్రులుగా, హైకోర్టు

—కొరవ 4 వ పేజీలో

# నిష్కల్మష హృదయుడు

## ఏ. సి. ని గూర్చి ముఖ్యమంత్రి ప్రశంసలు: హైదరాబాదులో చిత్రపటావిష్కరణం

ఆంధ్ర మునిసిపల్ ఛైర్మెన్ల సంఘ భవనంలో అలంకరించుటకు ఉద్దేశింపబడిన శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి రూపపటాన్ని, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు 10 తేదీ హైదరాబాదులో జూబిలీ హాలులో ఆవిష్కరిస్తూ, శ్రీ ఏ. సి. గుణగణాలనుగూర్చి మనస్ఫూర్తిగా ప్రశంసావాక్యాలు పలికారు.

శ్రీ ఏ. సి. ప్రత్యేక తరహాకు చెందిన నూతన వ్యక్తి అని, 16 ఏండ్లపాటు వారు నెల్లూరు మునిసిపల్ ఛైర్మెన్‌గా అవిచ్ఛిన్నంగా పనిచేశారంటే, వారి మంచితనమే దానికి కారణమని, పయటివారికి కరుకుతనంగలవాడుగా కనుపించినా, వారు కల్లకపటంలేని మనిషి అని, నిర్మొగమాటంగా మాట్లాడినా, మెత్తని హృదయం గలవారని, అందువల్లనే వారు అందరికీ ప్రేమపాత్రులు కాగలుగుతున్నారని చెప్తూ, వారికి దైవబలం గూడా వున్నదని శ్రీసంజీవరెడ్డిగారన్నారు. క్లిష్టమైన సదీజలాల సమస్యను సులభంగా పరిష్కరించ గలిగిన శ్రీ ఏ. సి. ప్రతిభను గూడా ముఖ్యమంత్రి ప్రశంసించారు.

శ్రీ ఏ. సి. చిత్రపటాన్ని సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారుడు శ్రీ దావలి నాగేశ్వరరావుగారు వ్రాశారు.



◄ ముఖ్యమంత్రి ఆవిష్కరించిన శ్రీ ఏ. సి. రూపపటం.

# పాతసభ్యులతోనే క్రొత్త కాంగ్రెస్ కార్యవర్గాలు?

( మా హైదరాబాదు విలేఖరి )

కాంగ్రెస్ఎలెక్షన్లు యిప్పట్లో జరుగవు అని తేలిపోయింది. జయపూర్‌లో మన ఎన్నికలకు సంబంధించిన విషయాలు లాంఛనంగాకాకపోయినా, ముఖాముఖీగానైనా యేస్థాయిలోనూ, ఎక్కడా ప్రస్తావనకైనారాలేదని ముఖ్యమంత్రి మెల్లగా చెప్పేశారు.

శ్రీ దవణతో ఎన్నికల నిర్వహణకు సంబంధించినవిషయాలను తాను కదిలించలేదని, మంత్రాయి మనకు పి. ఆర్. ఓ. గా వచ్చేందుకు అంగీకరించారో లేదో తెలియదనిగూడా వారు తెలియపరచారు. ఎన్నికలు యింతోత్వరగాజరగాలని అనుకుంటున్నానన్న ముఖ్యమంత్రిగారికి కామరాజ్ కాంగ్రెస్అధ్యక్ష నామినేషణతో ఎన్నికల వేడి చల్లారిపోయిందన్నమాటే.

అటు పాత మంత్రివర్గీయులలోగూడా తులసీదాస్‌జాధవ్ మనకు పి. ఆర్. ఓ. గా కొనసాగబోరని తెలిసినందువ, ఎన్నికలు జరగాలనేపట్టుదలను సడలించి, సకాలంలో ఎన్నికలు జరగటంలేదుకాబట్టి, ఈ పి.సి.సి.ని రద్దుచేసి, దానిస్థానే అన్నివర్గాలతో కూడిన అడ్‌హాక్ కమిటీని నియమించాలని కోరుకుంటున్నారు. మొత్తంమీద యిట్టయితే నేమి రోగి పాలే కోరుకున్నాడు, వైద్యుడూ పాలే త్రాగమన్నాడు అన్నట్లు కాంగ్రెస్ లోని రెండుగ్రూపులవారుకూడా యిప్పట్లో ఎన్నికలు జరుగవనే యదార్థస్థితిని అంగీకరించేందుకు తయారయ్యారు. ఇదొక

—కొరవ 5 వ పేజీలో

# గవర్నరు ప్రసంగపు తెలుగు ప్రతిని గూడా చదివే సాంప్రదాయం అవసరం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతాకాల సమావేశాన్ని లాంఛనప్రాయంగా గవర్నర్ జనరల్ ఎస్. యమ్. శ్రీనగేష్ ప్రారంభిస్తూ రాష్ట్రంలో పరిస్థితిని సమీక్షించారు. అన్ని ప్రజలకు తెలిసిన విషయాలే గవర్నరు ప్రసంగంలో ప్రస్తావించబడ్డాయి. ప్రముఖంగా చెప్పుకోదగిన కొత్త కార్యక్రమంగాని, కొత్త పథకంగాని యీ ప్రసంగంలో వెల్లడించబడలేదు. పెరుగుతున్న ధరలు, విస్తరిస్తున్న నిరుద్యోగ పరిస్థితి, పారిశ్రామిక అశాంతి మున్నగు కొన్ని సమస్యలు గవర్నరు ప్రసంగంలో పేర్కొనడమే జరుగలేదు. శాసనసభ చర్చల్లో వీటిని గురించే అధికంగా చర్చలు జరుగగలవు.

ఆంధ్రప్రదేశ్
వార్తాలేఖ
సి. వి. హెచ్. రావు

### ప్రసంగం తెలుగు ప్రతిని చదవాలి

ఆంగ్లంలో ఈ ప్రసంగాన్ని గవర్నరు స్వయంగా చదివారు. దాని తెలుగు ప్రతిని ఆయన తరఫున మరెవ్వరైనా చదవాల్సింది. సాధారణంగా తెలుగు ప్రతిని ఇంగ్లీషు తెలియని సభ్యులు చదువుకుంటారు. ఐనా లాంఛనంగా గవర్నర్ ఆంగ్ల ప్రసంగానంతరం తెలుగుప్రతి చదివితే మన రాష్ట్ర అధికారభాష తెలుగుగాబట్టి కొంత గౌరవప్రతిష్ఠలకు సూచకంగా ఉండేది. అంతేకాక పార్లమెంటులోని సంప్రదాయం పాటించినట్లయ్యేది. రాష్ట్రపతి ఆంగ్ల ప్రసంగం తర్వాత హిందీప్రతిని పార్లమెంటులో చదువుతారు.

వ్యవసాయోత్పత్తులను గురించిన మన ఆంధ్రోళనవృష్ట్యా సవరించబడిన సాంద్ర వ్యవసాయ కార్యక్రమం ఎంతవరకు ప్రగతి సాధించినదీ గవర్నరు ప్రసంగంలో వివరాలు అందజేస్తే ప్రతివారూ హర్షించేవారు. ఆ వివరాలు ప్రయోజనకరంగా కూడా ఉండేవి. ఇతరత్రాకూడా కొన్ని ప్రధాన పారిశ్రామిక విద్యుదుత్పత్తి కార్యక్రమాల్లో సాధించిన ప్రగతిని, ప్రణాళిక సవరింపబడినందున వాటికి జరిగిన ఎక్కువ కేటాయింపులు తెలిపివుంటే సముచితంగా ఉండేది.

### అమలుజరపడం ముఖ్యం

జాతీయాభివృద్ధి మండలి సమావేశం గతవారంలో జరిగినప్పుడు మన ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ చెప్పినట్లు ప్రణాళికా కార్యక్రమాల్లో అమలుజరిపే వ్యవస్థ బలహీనంగా ఉంది. ఇటువంటి ప్రసంగాలలోనూ, అధికార నివేదికల ప్రకటనలలోనూ ఆయా కార్యక్రమాలకు జరిగిన కేటాయింపులూ, అంచనాలూ, అప్పటివరకూ సాధించబడిన ఫలితాలూ వివ

—కొరవ 5 వ పేజీలో



## నెహ్రూకు జేజేలు!

*

సర్వలోకమాన్య సామ్రాజ్యనిర్మాణ
కాంతిదూత అతుల సౌఖ్యదాత
ఇండియాప్రధాని ఇవేశుభాకాంక్ష
లందుకొనుము దీనబంధు నెహ్రూ!

—శివారెడ్డి

(ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ 75 వ జన్మదినోత్సవం నిన్ననే జరిగింది)

## H.G.E.C. రేడియోలను మా స్కీము ద్వారా పొందండి

స్కీము ప్రారంభం 1-12-1963

నెలకు రూ. 25/- లు చొప్పున 16 నెలలలో మీరు ఒక 6 వాల్వులు, 3 బ్యాండ్లు H. G. E. C. (SABA, West Germany) రేడియో పొందండి. అదనముగా ధరలోని తేడాను చెల్లించి H. G. E. C. టేబుల్ మాడల్ లేక పోర్టబుల్ ట్రాన్సిస్టరు రేడియో పొందవచ్చును.

ప్రతినెల ఒక బహుమతి యివ్వబడును. బహుమతి పొందినవారు

మిగతా వాయిదాలకు పైకము చెల్లించకనే రేడియో పొందవచ్చును.

పూర్తి వివరములకు

శ్రీ

వెంకటేశ్వరా రేడియో ఎలక్ట్రికల్స్,

(మణి మెడికల్ స్టోర్సు ప్రక్కన)

ట్రంకురోడ్డు - నెల్లూరు

## వార్తలు

★ మహమ్మదాపురంకు అధునాతన ఆస్పత్రి
★ తాటిపర్తి పశువుల ఆస్పత్రి : యువదాత
★ కనిగిరికి మచ్‌ఖండ్ విద్యుత్సరఫరా
★ దక్కిలి మిడిల్‌స్కూలు: పార్కు
★ కోళ్ళెలదినం — సహకార సప్తాహం

### మహమ్మదాపురం ఆసుపత్రి

హైస్కూళ్లు, అనతికాలంలోనే హోయ్యర్ సెకండరీ స్కూళ్లు; అందమైన హైస్కూలు భవనాన్నేగాక, అపురూప సుందరమైన, ఆధునిక సౌకర్యయుతమైన హాస్టలు భవనాన్నిగూడా పూర్తిచేసుకొని, పల్లెసీమల విద్యాసంస్థలలో అంతటి భవనాలు కలిగినది రాష్ట్రంలోనే లేదనే పేరును సంపాదించిన దాత శ్రీ దొడ్ల సుబ్బారెడ్డికి, మహమ్మదాపురంలో ఒక అధునాతన ఆస్పత్రినిగూడా నెలకొల్పాలని కలిగిన సంకల్పం నిర్మాణ రూపంలోకి వచ్చిందనే సంతోషవార్త వినిపిస్తున్నది.

తాటిపర్తి పశువైద్యచికిత్సా కేంద్ర ప్రారంభోత్సవసభలో శ్రీ పలుకూరు దశరథరామరెడ్డి తాటిపర్తి ఆయుర్వేదవైద్యశాలను ప్రస్తావించినప్పుడు, మహమ్మదాపురంలో, శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారి ఔదార్యంతో ఒక అధునాతనవైద్యశాల రూపొందుతున్నదని; అప్పుడు అదివున్నా, తాటిపర్తి వైద్యశాల రద్దుకాబోదని, దానికి తగిన మందులు సరఫరాచేయగలమని శ్రీ సంజీవరెడ్డి — చంద్రశేఖర రెడ్డిగారలు వెల్లడించారు. ఆసభలో శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారుగూడా హాజరైవుండినారు.

తగిన భవనవసతులతో, అధునాతన సౌకర్యాలతో ఈ హాస్పిటల్ వెలుస్తుందని, భవననిర్మాణం గూడా కొనసాగుతున్నదని, ఆంధ్ర ప్రభుత్వం అభిమానిస్తే అనుకునే దానికంటే ముందుగానే, ఈ హాస్పిటల్ సౌకర్యాన్ని ఆ ప్రాంత ప్రజలు పొందగలరనిగూడా అంటున్నారు. ఈ విషయంలో శాసనసభ్యుడు శ్రీ సంజీవరెడ్డి యింతో కృషిచేస్తున్నారనిగూడా తెలుస్తున్నది.

మహమ్మదాపురం ప్రాంతానికి విద్యాదాతగ అనిపించుకున్న శ్రీ

—కొరవ 6-వ పేజీలో



తాటిపర్తి యువదాత
శ్రీ పుచ్చా వెంచురుబ్బారెడ్డి

# పంచాయతీల పునర్నిర్మాణం

## జిల్లాపరిషత్తు సిఫారసులు పాక్షికములని, విచారణ జరుపమని కలెక్టరుకు నివేదిక

పంచాయతీల పునర్విభజనకు సంబంధించి గత 10 తేదీ జిల్లాపరిషత్తు జనరల్ బాడీ సమావేశం తీసుకున్న నిర్ణయాలు "పాక్షికంగా, అప్రజాస్వామికంగా, ప్రతికాలోచితంగా, కుత్సితంగా" వున్నవని; మెజారిటీపార్టీని మైనారిటీచేయాలని, తమ వ్యతిరేకులను తుడముట్టించాలనే ప్రయత్నం జాయింటు నిర్ణయాలలో స్పష్టమవుతుందని తెలియచేస్తూ; స్వయంగాగాని, లేక ఒక నిష్పాక్షికమైన అధికారిచేతగాని విచారణ జరిపించి; జనాభా, ఆదాయము, భౌగోళికసామీప్యత, తదితర పరిపాలనా సౌకర్యములదృష్ట్యా దిగువ కనుపరచిన పంచాయతీల విభజనను నిర్ణయించవలసిందిగా, వరికుంటపాడు పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ధనెంకుల నరసింహం, మరొక 17 మంది పంచాయతీఅధ్యక్షులు నెల్లూరుజిల్లాకలెక్టరుకు ఒక నివేదిక సమర్పించారు.

ఉదయగిరి తాలూకాను పంచాయతీ సమితులుగా విభజించేటప్పుడు రాజకీయ దృష్టితో అన్యాయంజరిగిందని, తాలూకా పటాన్ని తీసుకొని చూస్తే అది తేటతెల్లమవు

—కొరవ 7 వ పేజీలో



నెల్లూరుపోలీసు క్రీడోత్సవాలలో బంతాడాగేమ్ (బక్ స్పాటింగ్) పోటీలో పాల్గొని గెలుపొందిన అధికారులు — పై వరుస ఎడమనుండి కుడికి—జవాను ఇంజనీరు శ్రీ టి. మిత్రా, డాక్టరు పి.వి. రెడ్డి, శ్రీ జక్కా వెంకట్రామరెడ్డి. క్రింది వరుసలో హైదారాబాదు గా పోటీలో పాల్గొన్న శ్రీలు — కుమారి లక్ష్మి, కుమారి జె. వత్సల, శ్రీమతి లలిత. (ఫోటో : ఎతిరాజ్)

# గుంటూరు టవున్ కాంగ్రెస్ కైవశం!

# కమ్యూనిస్టుపార్టీ ఘోర పరాజయం!!

మూడు సంవత్సరాలకాలం ప్రజాప్రతినిధుల పాలనలోలేని గుంటూరు పురపాలక సంఘం ఈనెల 6వ తేదీజరిగిన ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ హస్తగతమైంది. పురపాలక సంఘమును తమదిగా చేసుకోవాలను కొన్న కమ్యూనిస్టులు, గణనీయంకాని సంఖ్యలో విజయస్థానమాత్రమే సంపాదించ కలిగారు. అపార్టీ నాయకుడు శాసన సభ్యుడు శ్రీ కనుపర్తి నాగయ్య "దావ తప్పి కన్నుల్లోట్ట పోయినట్లు"గా విజయం

**శిలానంద్**

పొందారు. గుంటూరుజిల్లా రాజకీయాలలో భీష్మాచార్యులవంటి శ్రీ దావలి సూర్యనారాయణగారి ఎన్నికతో ప్రారంభమైన కాంగ్రెసు వారుల విజయం 20 సీట్లు సంపాదించుకొని, తిరుగులేని మెజారిటీని సాధించింది.

"సిటిజన్స్ఫ్రంట్" నిర్మాణంలోను, విజయం సాధించడంలోనూ అపూర్వకృషి సల్పినవారు శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి, శ్రీ మేడూరి నాగేశ్వరరావు ప్రత్యేకలు అన్నుల సర్వత్రా అభినందింపబడుతున్నారు.

"పిట్ట పోరేకాలమునకు కుక్క మూతి పిందెలు" అన్నసామెతను సార్థకపరుస్తూ వ్యక్తిగత కార్యక్రమములతో మాత్రసంస్థకే వెన్నుపోటుపొడవ ప్రయత్నించిన ప్రబుద్ధులకు ఈ ఎన్నికలవిజయం కనువిప్పును చేకూర్చింది.

ప్రారంభంనుండి పురపాలక సంఘ సౌలభ్యమును వహించ అభిలషించి, కృషి సాగించిన శాసనసభ్యుడు శ్రీ వేల్పూలు హనుమయ్య ఘనవిజయాన్ని సాధించారు. స్వతంత్రులు 5 గురు గెలుపొందారు. అందులో కొందరు లోపాయకారీగా కాంగ్రెసుపార్టీ మద్దతును పొందినవారే గనుక సిటిలో ఇద్దరు ముగ్గురు "సిటిజన్స్ ఫ్రంట్"లో చేరవచ్చు.

—కొరవ 7 వ పేజీలో

**CORPORATION BANK**

**is a**

SAFE STOREHOUSE FOR YOUR SAVINGS.

Attractive interest rates are offered on Deposits.

For details, please contact your nearest Branch Agent:

The Canara Banking Corporation, Ltd.,

Regd. Office: UDIPI. | Admn. Office: MANGALORE.

For Brisk & Beauty



**RAYAVARAPU SANKARIAH & SONS,**

CLOTH MERCHANTS

TRUNK ROAD (Tel: 138) NELLORE.

